## పౌష్టికాహారం తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండండి

ఏ సిడిపిఒ రత్తమ్మ,సూపర్వైజర్ సుజాత





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

ఆదివారం 22 సెప్టెంబర్ 2024

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి కొరత.

### నీరు లేక రోగులు,వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు.

### వాటర్ ట్యాంకర్లతో నీటి సరఫరా.

### మారిన పరిష్కారం శూన్యం.



కారేపల్లి,సెప్టెంబర్ 21,ప్రజాజ్యోతి:సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల ప్రభుత్వాసుపత్రి(పి.హెచ్.సి)లో నీటి కష్టాలు తీవ్రతరమవుతున్నాయి.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో 16 ఉప కేంద్రాలను కలిగిన మండల ప్రభుత్వ వైద్యశాలలో చుక్కనీరు రాకపోవడం గమనార్హం.నిత్యం వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులు, ఇన్ పేషంట్ల,వారి సహా యకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాసుపత్రికి మండలం నుంచి రోజుకు సుమారు వంద మంది వరకు వైద్య సేవల కోసం అవుట్ పేషంట్లు వస్తుంటారు. గర్భిణులు, బాలింతలు,వారి సహాయకులు ఇనపేషంట్లు ఆసుపత్రిలో సేవలందు కుంటుంటారు.వారితో పాటు ఆసుపత్రి వైద్యులు,నర్సులు,సిబ్బంది దాదాపు 20 మంది వరకు విధులు నిర్వర్తిస్తున్నారు.ఆసుపత్రిలో ల్యాబ్ క్లీనింగ్,మరుగుదొడ్ల వినియోగం,తదితర అవసరాలకు కలిపి దాదాపు రోజుకు సుమారు ఒక ట్యాంకరు పైగా నీరు అవసరమవుతుంది. మరుగుదొడ్లకు నీటి సరఫరా లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దావాఖానాలో చుక్కనీరు లేకపోవడం బాధాకరమని ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు తీవ్ర అసహనం వ్యక్తపరుస్తున్నారు.మండల కేంద్రంలోని ఆసుపత్రిలోనే నీటి కొరతకు అధికారులు పరిష్కార మార్గం చూపకపోతే,మిగతా ఉప కేంద్రాల పరిస్థితి ఏమిటని బహిరంగంగా చర్చించుకుంటున్నారు.ప్రభుత్వాలు మారుతున్న శాశ్వత పరిష్కారం మాత్రం చూపలేకపోతున్నారని,నీటి సమస్యతో తాము తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని రోగులు వాపోతున్నారు.

**పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.. వైద్యులు డాక్టర్ సురేష్.**

ప్రభుత్వ ఆసుపత్రిలో నీటి కొరత సమస్యలపై పలుమార్లుపై అధికారుల దృష్టికి తీసుకెళ్లామని,శాశ్వత పరిష్కారం మాత్రం చూపలేకపోయారని అన్నారు. గ్రామపంచాయతీ సహకారంతో బీసీ కాలనీకి వెళ్లే పైపులైను ద్వారా ఆస్పత్రిలోకి టాప్ ని ఏర్పాటు చేయించినప్పటికీ నీరు రావడంలేదని అన్నారు. దీంతో శాశ్వత పరిష్కారం కోసం ఎమ్మెల్యే సహకారంతో బోరును వేయించినప్పటికీ నీరు పడకపోవడంతో సమస్య అలాగే ఉందని అన్నారు. మిషన్ భగీరథ పైపు ద్వారా డైరెక్ట్ కలెక్షన్ తో ప్రతిరోజు నీరు వచ్చేలా టాప్ ను ఏర్పాటు చేస్తే నీరు నిల్వ చేసుకునే సదుపాయం ఉంటుందని అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేసి ట్యాంకర్ వాటర్ పంపించవలసిందిగా కోరామని డాక్టర్ సురేష్ అన్నారు.ఇలా ప్రతిసారి వాటర్ ట్యాంకర్ తెప్పించుకో వటం ఇబ్బందికరమని,మండల అధికారులు చొరవ చూపి శాశ్వత పరిష్కారాన్ని చూపాలని వైద్యులు కోరారు.

# మోనాల ముచ్చటగా మరమ్మత్తులు

### వానొస్తే బురద.. ఎండ కొడితే దుమ్ము

### ఒక్క వానకే రోడ్డుపై నీళ్లు

### మరమ్మత్తులు చేశామని గొప్పలు

### ఖమ్మం కోదాడ రోడ్డుకి మోక్షం లభించదా



## బాణాపురం హైస్కూల్లో జరిగిన మండల స్థాయి క్రీడ పోటీల్లో ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్న బాణాపురం హైస్కూల్ విద్యార్థులు.









**మాట్లాడుతున్న బాణాపురం హైస్కూల్ హెచ్ఎం ఇవి రామిరెడ్డి..**

**క్రీడా పోటీల్లో విజేతగా నిలిచిన బాణాపురం హైస్కూల్ విద్యార్థులు.**

ముదిగొండ సెప్టెంబర్21(ప్రజా జ్యోతి) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలు జూనియర్, సీనియర్ విభాగాలలో అండర్ 14,అండర్ 17 బాల,బాలికలకు కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ పోటీలను మండలపరిధిలో జడ్పిహెచ్ఎస్ బాణాపురంలో గత మూడు రోజులుగా ఉత్సాహంగా నిర్వహించారు.ఈపోటీల్లో జడ్పిహెచ్ఎస్ బాణాపురం హైస్కూల్ విద్యార్థులు క్రీడల్లో పాల్గొని అత్యంత ప్రతిభ చూపి 9 విభాగాల్లో పథకాలు సాధించి ముదిగొండ మండల క్రీడల ఛాంపియన్ గా నిలవడం జరిగిందని హెచ్ఎం ఇ వెంకట్రామిరెడ్డి శనివారం తెలిపారు.అండర్ 14 బాలుర కబడ్డీలో ముదిగొండ పాఠశాల ప్రథమ స్థానం,ద్వితీయ స్థానంలో వల్లభి.అండర్ 14 బాలికలు ప్రథమ స్థానం,మేడేపల్లి ద్వితీయ స్థానం వల్లభి,అండర్ 17 బాలికలు మేడేపల్లి ప్రథమ స్థానం,వల్లభి ద్వితీయస్థానం,ఖోఖోలో బాలురు పెద్దమండవ,బాణాపురం,ప్రథమ స్థానం, ద్వితీయస్థానం,బాణాపురం,బాలికలు సీనియర్స్ పెద్దమండవ,బాణాపురం,ప్రథమ,ద్వితీయ స్థానం, జూనియర్స్ లో బాణాపురం,పమ్మి ప్రథమ, ద్వితీయస్థానం నిలిచారు.వాలీబాల్ పోటీల్లో ముదిగొండ,బాణాపురం ప్రథమ,ద్వితీయ స్థానం, ముత్తారం,బాణాపురం,ప్రథమ,ద్వితీయ స్థానం,ముత్తారం,బాణాపురం ప్రథమ, ద్వితీయ స్థానంలో గెలుపొంది బాణాపురం హైస్కూల్ విద్యార్థులు శాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. మండల స్థాయి క్రీడా పోటీల గెలుపొంది జోనల్ స్థాయికి 20 మంది విద్యార్థులు,బాణాపురం హైస్కూల్ నుండి ఎంపికయ్యారని హెచ్ఎం ఇవి రామిరెడ్డి తెలిపారు.ఛాంపియన్షిప్ సాధించిన బాణాపురం హైస్కూల్ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు,ఉపాధ్యాయులు గ్రామస్తులు, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇవి రామిరెడ్డి,ఫిజికల్ డైరెక్టర్ వి శ్రీని వాస్, ఉపాధ్యాయ బృందం,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మండల స్థాయి పోటీల్లో సత్తా చాటిన యూనివర్సల్ విద్యార్థులు..

**జోనల్ పోటీలకు ఎంపిక పట్ల హర్షం..**



తల్లాడ, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్):ఈ నెల 19, 20న డాన్ బాస్కో పాఠశాలలో మండల స్థాయి పాఠశాలల ఆటల పోటీల ఎంపిక లో స్థానిక యూనివర్సల్ పాఠశాల కు చెందిన 13 మంది బాలికలు, 11 మంది బాలురులు ఎంపికయ్యారు. దివ్యశ్రీ(వాలీబాల్ సీనియర్స్) అనుశ్రీ(కబడ్డీ సీనియర్స్) శైలజ( ఖో ఖో సీనియర్స్ ) జిగీష (ఖో ఖో జూనియర్స్) గౌతమి( ఖో ఖో జూనియర్స్) వేదవతి (ఖో ఖో జూనియర్స్ ) భార్గవి (కబడ్డీ జూనియర్స్ ) శ్రీజ (షాట్ పుట్ జూనియర్స్ ) భార్గవి. 100 మీటర్స్ రన్నింగ్, జిగీష (లాంగ్ జంప్ జూనియర్ ) భార్గవి లాంగ్ జంప్ జూనియర్స్, కీర్తి . లాంగ్ జంప్ సీనియర్స్ ఎంపిక అయ్యారు. బాలుర విభాగం లో గోపిచంద్ . వాలీబాల్ సీనియర్స్) హరిదీప్ (కబడ్డీ సీనియర్స్) జహీర్ . కబడ్డీ సీనియర్స్) అరవింద్ (ఖో ఖో సీనియర్ )కౌశిక్ . ఖో ఖో సీనియర్,వెంకట్ సాయి రెడ్డి . ఖో ఖో జూనియర్స్, జగత్ సాయి.కబడ్డీ జూనియర్స్,మహేష్ వాలీబాల్ జూనియర్స్,అఖిల్ . వాలీబాల్ జూనియర్స్ , హరిదీప్ .లాంగ్ జంప్ సీనియర్, 100 మీటర్స్ సీనియర్ లో ఎంపిక అయ్యారు. పాఠశాల నుండి ఈనెల 24, 25 వ తారీకు జరిగే నాలుగు మండలాల స్థాయి క్రీడలకు వీరు ఎంపికవడం చాలా గర్వకారణంగా ఆనందంగా ఉందని, ఎంపికైనటువంటి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ టీ కె ప్రసన్నన్, పి ఇ టీ నాగేశ్వర్, మోహన్, యాకుబ్, పాఠశాల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## వరద బాధితులకు అండగా చైతన్య స్కూల్.



సత్తుపల్లి సెప్టెంబర్21 ప్రజా జ్యోతి.:ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సర్వం, కోల్పోయిన మున్నేరు వరద బాధితులకు అండగా చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో 20 వేల నగదు,2 క్వింటాళ్ల బియ్యాన్ని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలకు, బాధితులకు అండగా ఆపన్న హస్తము అందించి, సమాజ సేవలో పాల్గొనేటట్టు చిన్నారులను ప్రోత్సహించటం చైతన్య స్కూల్ అభినందనీయమన్నారు. చిన్నారులకు సేవా కార్యక్రమాలు, చిన్ననాటి నుండి నేర్పించడం, ఉత్తమ లక్షణం అని, ఈ విధంగా అందజేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ మురళీకృష్ణ, డైరెక్టర్లు సుజాత, రాకేష్, రవికుమార్, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, రఫీ, కమల్ పాషా,యూనిస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తయారు చేసుకోవాలి....



**సీడీపీవో కనకదుర్గ.**

సత్తుపల్లి సెప్టెంబర్21 ప్రజా జ్యోతి.: తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తయారు చేసుకోవాలని సిడిపిఓ కనకదుర్గ అన్నారు. శనివారం మండల పరిధిలోని రామనగరం గ్రామంలో పోషణ్ మహా సందర్భంగా పలువురు గర్భిణీలకు శ్రీమంతాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతోటి ఎక్కువ పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలని, కూరగాయలు, ఆకుకూరలు, అనేక ఫైబర్ విటమిన్ ఏ, బి, విపరీతంగా లభిస్తాయి, అదే మాంసాహారం తింటే అరిగేందుకు 36 గంటలు పడుతుందని, ఆరోగ్యం కూడా మంచిగా ఉంటుందని, ఐరన్ టాబ్లెట్లు వేసుకోకుండా పల్లీలు, ఖర్జూరం, బెల్లం, గోంగూర తీసుకోవడం వల్ల ఐరన్ లోపం లేకుండా ఉంటుందన్నారు. అదేవిధంగా మునగాకు, కరివేపాకు రెగ్యులర్ ఏదో ఒక రూపంలో తీసుకుంటే 300 రకాలు రోగాలు దరిచేరవని గర్భిణీలకు తెలియచెప్పారు. హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మహాలక్ష్మి, సిబ్బంది సర్వేశ్వరి,సౌభాగ్యం, భారతి, సుజాత, రాధ, ఆరోగ్య సిబ్బంది వున్నారు.

## ముదిగొండ తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్.



తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్.

ముదిగొండ సెప్టెంబర్21(ప్రజా జ్యోతి) : మండల కేంద్రమైన ముదిగొండ తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు.పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను త్వరితిగతిన పరిష్కరించాలని,ఓటర్ల నమోదు,ఓటర్ల జాబితా పరిశీలన,ఈనెల 25 లోపు పూర్తిచేయాలని తాసిల్దార్ కె సునీత ఎల్జిబెత్ కు ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో తాసిల్దార్ కె సునీత ఎలిజిబెత్,ఆర్ఐ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తాసిల్దార్ సునీత.



కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి.

ముదిగొండ సెప్టెంబర్21(ప్రజా జ్యోతి) :తెలంగాణ పోరాట యోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి తాసిల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు.ఈసందర్భంగా బాపూజీ చిత్రపటానికి పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.నిరంకుశ,నిజాం వ్యతిరేక తెలంగాణ పోరాట యోధుల్లో ఒకరైన కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో తాసిల్దార్ కె సునీత ఎలిజిబెత్, ఆర్ఐ ప్రసన్నకుమార్,యుడిసి నాగలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ రవీందర్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నం సేవా ఫౌండేషన్ లో ఫ్రూట్స్ పంపిణీ

అలాగే వివిధ అనాధ ఆశ్రమాలలో అన్నదాన వితరణ కార్యక్రమం



ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి : ఉభయ తెలుగు రాష్ట్రాల అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కో కన్వీనర్ అన్నరపు నాగ రామాచారి పుట్టినరోజు సందర్భంగా అన్నం సేవా ఫౌండేషన్ లో తెలంగాణ రాష్ట్ర అన్నదాన కమిటీ అధ్యక్షులు తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ గుత్తా చంద్రశేఖర్ , అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఫ్రూట్స్ పంపిణీ చేశారు . అలాగే వివిధ అనాధ ఆశ్రమాలలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .

# రుణాల రెన్యూవల్స్ చేయించు కున్న రైతులకు వడ్డీ రాయితీ.

### రైతులు తమ ఖాతాలను కేవైసీ చేయించుకోవాలి - సొసైటీ చైర్మన్.

కారేపల్లి, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి : రైతు సోదరులు తమ రుణాలను తప్పని సరిగా రెన్యూవల్స్ చేసుకోవాలని కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సొసైటీ కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెన్యూవల్స్ కు రుణమాఫీతో సంబంధం లేదన్నారు. రుణమాఫీ అయినవారు రెన్యూవల్ చేయించుకుంటేనే మాఫీ పైకం ఇస్తున్నట్లు తెలిపారు. రెన్యూవల్ చేసుకోవటం ద్వారా వడ్డీ రాయితీ 3శాతం వస్తుందన్నారు.కారేపల్లి సొసైటీలో ఇప్పటి వరకు 1310 మంది రైతులకు రూ.5.13 కోట్లు రుణమాఫీ అయిందన్నారు. మాఫీ అయిన రైతులు రెన్యూవల్స్ చేయించుకున్న రైతులకు తిరిగి రుణాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. సొసైటీలో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రస్తుతం 20.20.0.13, డీఏపీ, 14.35.14, యూరియా, 28.28.0 ఉన్నాయన్నారు. రైతు సోదరులు సొసైటీ ద్వారా లభిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు సొసైటీలోని ఖాతాలకు కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఆధార్ కార్డులోని పేరు, సొసైటీలో ని పేరు ఒకే విధంగా ఉంటేనే రుణమాఫీ





వస్తుందని దీనికి రైతులు తమ కలర్ ఆధార్ కార్డులు సొసైటీలో సమర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, కొత్తూరి రామారావు, ఇల్లంగి పాప, కార్యదర్శి బొల్లు హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి కొరత.

### నీరు లేక రోగులు,వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు.

### వాటర్ ట్యాంకర్లతో నీటి సరఫరా.

### మారిన పరిష్కారం శూన్యం.

కారేపల్లి, సెప్టెంబర్ 21,ప్రజాజ్యోతి:సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల ప్రభుత్వాసుపత్రి(పి.హెచ్.సి)లో నీటి కష్టాలు తీవ్రతరమవుతున్నాయి.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో 16 ఉప కేంద్రాలను కలిగిన మండల ప్రభుత్వ వైద్యశాలలో చుక్కనీరు రాకపోవడం గమనార్హం.నిత్యం వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులు, ఇన్ పేషంట్లు,వారి సహా యకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాసుపత్రికి మండలం నుంచి రోజుకు సుమారు వంద మంది వరకు వైద్య సేవల కోసం అవుట్ పేషంట్లు వస్తుంటారు. గర్భిణులు, బాలింతలు,వారి సహాయకులు ఇనపేషంట్లు ఆసుపత్రిలో సేవలందు కుంటుంటారు.వారితో పాటు ఆసుపత్రి వైద్యులు,నర్సులు,సిబ్బంది దాదాపు 20 మంది వరకు విధులు నిర్వర్తిస్తున్నారు.ఆసుపత్రిలో ల్యాబ్ క్లీనింగ్,మరుగుదొడ్ల వినియోగం,తదితర అవసరాలకు కలిపి దాదాపు రోజుకు సుమారు ఒక ట్యాంకరు పైగా నీరు అవసరమవుతుంది. మరుగుదొడ్లకు నీటి సరఫరా లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దావాఖానాలో చుక్కనీరు లేకపోవడం బాధాకరమని ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు తీవ్ర అసహనం వ్యక్తపరుస్తున్నారు.మండల కేంద్రంలోని ఆసుపత్రిలోనే నీటి కొరతకు అధికారులు పరిష్కార మార్గం చూపకపోతే,మిగతా ఉప కేంద్రాల పరిస్థితి ఏమిటని బహిరంగంగా చర్చించుకుంటున్నారు.ప్రభుత్వాలు మారుతున్న



శాశ్వత పరిష్కారం మాత్రం చూపలేకపోతున్నారని,నీటి సమస్యతో తాము తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని రోగులు వాపోతున్నారు.

పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.. వైద్యులు డాక్టర్ సురేష్.

ప్రభుత్వ ఆసుపత్రిలో నీటి కొరత సమస్యలపై పలుమార్లుపై అధికారుల దృష్టికి తీసుకెళ్లామని,శాశ్వత పరిష్కారం మాత్రం చూపలేకపోయారని అన్నారు. గ్రామపంచాయతీ సహకారంతో బీసీ కాలనీకి వెళ్లే పైపులైను ద్వారా ఆస్పత్రిలోకి టాప్ ని ఏర్పాటు చేయించినప్పటికీ నీరు రావడంలేదని అన్నారు. దీంతో శాశ్వత పరిష్కారం కోసం ఎమ్మెల్యే సహకారంతో బోరును వేయించినప్పటికీ నీరు పడకపోవడంతో సమస్య అలాగే ఉందని అన్నారు. మిషన్ భగీరథ పైపు ద్వారా డైరెక్ట్ కలెక్షన్ తో ప్రతిరోజు నీరు వచ్చేలా టాప్ ను ఏర్పాటు చేస్తే నీరు నిల్వ చేసుకునే సదుపాయం ఉంటుందని అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేసి ట్యాంకర్ వాటర్ పంపించవలసిందిగా కోరామని డాక్టర్ సురేష్ అన్నారు.ఇలా ప్రతిసారి వాటర్ ట్యాంకర్ తెప్పించుకోవటం ఇబ్బందికరమని,మండల అధికారులు చొరవ చూపి శాశ్వత పరిష్కారాన్ని చూపాలని వైద్యులు కోరారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలు

ఖమ్మం, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:ఖమ్మం లకారం ట్యాంక్ బండపై ఉన్న స్వర్గీయ శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు , తెలంగాణ తొలి దశ , మలిదశ పోరాట వీరుడు తెలంగాణ రాష్ట్రం కోసం , మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా రాజీనామా చేసిన , తెలంగాణ జాతిపిత , పద్మశాలి ముద్దుబిడ్డ అని నాయకులు కొనియాడారు కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు , ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శ్రీనివాసరావు , విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ , పిల్లలమర్రి కొండలరావు , యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కు మార్ , చందా వీరభద్రం , మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి ఇంజ మూరి సంధ్యారాణి , గుడ్ల శీను , రచ్చ శీను , మసనం శివ , పంతంగి అశోక్ , పొరుపల్లి సత్యనారాయణ , మసనం సీతారామయ్య , బోగా గిరి , జీవీర్ ,



పాపారావు , కుసుమ రాము , జెల్లా రామ్మూర్తి , యలగందుల సత్య నారాయణ , స్వర్ణం పుల్లయ్య , దాసరి వెంకటేశ్వర్లు , గుర్రం కవి తది తరులు పాల్గొన్నారు .

# తల్లాడ మండలంలో తుమ్మల యుగంధర్ సుడిగాలి పర్యటన..








తల్లాడ, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్):తల్లాడ మండలంలో శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ పర్యటించారు. కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు. రాయల రాము నివాసం నందు జరిగిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా సీనియర్ నాయకులు రాయల నరసింహారావు, రాయల రాము యంగేందర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండలంలో రాజకీయ పరిస్థితుల గురించి కొద్ది సేపు అక్కడ చర్చించారు. అనంతరం స్థానిక రింగ్ రోడ్డు వద్ద సరికొండ రమణమ్మను పరామర్శించారు. అన్నారుగూడెం గ్రామంలో గోవిందు రోశమ్మ ఇటీవల మరణించారు. అక్కడికి వెళ్లి రోచమ్మ కుమారులు గోవింద్ శ్రీనివాసరావు ను పరామర్శించారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో శీలం కృష్ణారెడ్డి దశదిన కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తేదేపా నేత కోడూరు రాముని ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ , రాయల రాము, దుండేటి వీరారెడ్డి ,మారెళ్ళ లక్ష్మణ్ రావు ,జక్కపుడి కిషోర్, అనుములు బుజ్జి సాగర్ ,దీవెళ కృష్ణయ్య .తుమ్మలపల్లి రమేష్ , మారల మల్లికార్జునరావు, కోడూరు రాము, పాల్గొన్నారు.

# మోనాల ముచ్చటగా మరమ్మత్తులు

**వానొస్తే బురద.. ఎండ కొడితే దుమ్ము**

**ఒక్క వానకే రోడ్డుపై నీళ్లు**

**మరమ్మత్తులు చేశామని గొప్పలు**

**ఖమ్మం కోదాడ రోడ్డుకి మోక్షం లభించదా**










ముదిగొండ సెప్టెంబర్21(ప్రజా జ్యోతి) : ఖమ్మం కోదాడ రహదారి ఎప్పుడు అత్యంత రద్దీగా ఉంటుంది. ఈ దారిలోనే ఉన్న ముదిగొండ మండల కేంద్రం కావడం, గ్రానైట్ పరిశ్రమ జిల్లాలోనే ముదిగొండలో ప్రముఖంగా ఉండటంతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. జిల్లా కేంద్రానికి చెరువుగా ఉండటంతో మండలానికి వచ్చే వారితో పాటు ఖమ్మానికి నిత్యం ప్రయాణిస్తుంటారు. స్థానిక పారిశ్రామిక ప్రాంతంలో రోడ్డు పై భారీ గుంతలు ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతున్నది. ఈ రహదారి గత నాలుగు సంవత్సరాలుగా గుంతలు పడి చిన్న వర్షం కురిస్తే చాలు రోడ్డుపై నీరు నిలిచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డుపై సాధారణ ప్రయాణికులతో పాటు గ్రానైట్ ఫ్యాక్టరీలకు చెందిన అతి భారీ వాహనాలు తిరుగుతుంటాయి. గ్రామ శివారులో జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుండగా ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టటం లేదు. జాతీయ రహదారి పనులు దాదాపు పూర్తయి ఆరు నెలలుగా ఆ నిర్మాణ సంస్థ వాహనాలు ఈ రోడ్డుపై తిరగాకపోయినా ఈ రోడ్డుకు మాత్రం మరమ్మత్తులు చేపట్టటం లేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడి రహదారి చెరువును తలపించిన పది రోజులపాటు ఎలాంటి మరమ్మత్తులు చేయలేదు. ప్రజలు అలానే ఇబ్బంది పడుతూ ఈ రోడ్డుపై తిరిగారు. రెండు రోజుల క్రితం ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతలు పూడ్చి మరమ్మత్తులు చేశామని రోడ్డు బ్రహ్మాండంగా ఉందని చెప్పారు. మరల శనివారం కురిసిన చిన్న వానకే రోడ్డుపై గుంతలు పడి బురదగా మారింది. చిన్న వర్షానికి రోడ్డుపై నీరు నిలిచి గుంతలు పడటం ఏంటని స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. మరలా రోడ్డు పాటువడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. స్థానికంగా ఉన్న గ్రానైట్ ఫ్యాక్టరీల నుంచి వచ్చే వృధా నీరు రోడ్డుపై వదలడం వల్లే రోడ్డుపై భారీగా నీరు నిలుస్తున్నాయని దీని గురించి ఎవరు పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రానైట్ పరిశ్రమల భారీ వాహనాలు ఓవర్ లోడ్ తో తిరుగుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని. ఆయా సంస్థలు కనీసం రోడ్డుకి మరమ్మత్తులు కూడా చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టడం వల్లే చిన్న వర్షానికి రోడ్డు మరల దెబ్బతిన్నదని ఈ పనులు చేసిన వారిపై చర్యలు తీసుకొని ఇప్పటికైనా శాశ్వతంగా రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పౌష్టికాహారం తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండండి







## ఏ సిడిపిఒ రత్తమ్మ,సూపర్వైజర్ సుజాత

కల్లూరు సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి): గర్భిణీ స్త్రీలు,బాలింతలు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఏ సిడిపిఓ రత్తమ్మ,సూపర్వైజర్ సుజాత అన్నారు.శనివారం చంద్రుపట్ల సెక్టార్ పరిధి వెన్నవల్లిలో జరిగిన పోషణ మాసం కార్యక్రమాన్ని సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీడీపీఓ రత్తమ్మ మాట్లాడుతూ గర్భ నిర్ధారణ జరిగినప్పటి నుండే పోషకాహారం తీసుకున్నట్లయితే తల్లులు, పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు,గుడ్డు,పాలు,పల్లీలు బెల్లం లాంటివి ప్రతిరోజు తీసుకున్నట్లయితే ఐరన్ లోపం లేకుండా ఉంటుంద న్నారు. పోషకాహారా లోపం ఉన్న 20 మంది పిల్లలను చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లడం జరిగింది. డాక్టర్ తబసుమ్, డా.సాకేత్ లు బరువు తక్కువ పిల్లలను పరీక్షించి ఎన్ఆర్సి కి రిఫర్ చేసి మందులు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా గర్భిణీలకు సీమంతాలు,పిల్లలకు అన్నప్రాసనలు,అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కోరుకొండి సబ్ సెంటర్ ఏఎన్ఎం స్వరూపారాణి టీచర్లు ఝాన్సీ కమల ఆశాలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొనడం జరిగినది.

# మాయమైపోతున్న చెరువులు

**వేలంపాటకి నోచు కొని గ్రామాలలో చెరువులు**



వైరా, సెప్టెంబర్ 21 చెరువుల మరమత్తులు చేసేది ప్రభుత్వ ఆదాయంతో. కానీ మా పట్టా భూములు అని స్థానిక గ్రామ రైతులు చెరువులను లీజుకిస్తున్న వైనం స్థానిక ఖమ్మం జిల్లాలో కొన్ని మండలాలలో కనబడుతుంది. గత కాలంలో చెరువులు ఆమ్ ఫట్ స్వాహాల చెరువులను కొందరు రాజకీయవేత్తలు ఆక్రమిస్తున్నారు అని సమాచారం. ఇది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. త్వరలో ఆధారాలతో వార్త ప్రచురించబడుతుంది. అలాగే జిల్లాలో గల మరికొన్ని గ్రామపంచాయతీలలో చెరువులను పంచాయతీ అధినంలో మత్స్య శాఖ వారికి డీడీలు రూపంలో కట్టి వాటిని స్థానిక రైతులు ఎక్కువ మొత్తంలో లీజులు వసూలు చేశారని ఆరోపణలు వినబడుతున్నాయి. ఇది ఇలా ఉండగా కొన్ని చెరువులు లీజు నడవకపోయినా కొంతమంది పెత్తందారుల ఆదినంలో ప్రవేట్ వ్యక్తులు ద్వారా లీజులు నడిపించి పంచాయతీ నిధులను స్వాహా చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఇవి పూర్తి వివరాలు తెలియాల్సి

# ఎస్టి కార్పోరేషన్ రుణాలను మంజూరు చేయాలి.




## గిరిజన సమాఖ్య డిమాండ్

ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి: పెండింగ్లో ఉన్న ఎస్టి కార్పోరేషన్ రుణాలను తక్షణమే మంజూరు చేయాలని, ప్రైవేటు రంగంలోను గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ గిరి జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మంజిల్లా సమితి సమావేశం బాబోత్ భరత్ అధ్యక్షతన శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో అజ్మీర రామ్మూర్తి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ నిధులను ఖర్చు చేయాలని ఇతర రంగాలకు కేటాయించడం సరికాదన్నారు. గిరిజనులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను కల్పించాలని, విద్య, భూ, ఉపాధి హక్కులను కల్పించడంలో పాలక వర్గాలు విఫలమవుతున్నాయన్నారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా మాట్లాడుతూ దేశంలో ఏదో ఒక మూల గిరిజనులపై ఇంకా దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆయన ఆరోపించారు. మతోన్మాదుల వల్ల ప్రమాదం పొంచి ఉందని గిరిజన సమాఖ్య కార్యకర్తలు చైతన్యవంతులై సంఘాన్ని బలోపేతం చేయడంతోపాటు హక్కుల కోసం పోరాడాలని మహ్మద్ మౌలానా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు పాల్తియా శ్రీను, గుగులోత్ శ్రీనివాస్, బానోత్ రాంబాబు, బానోత్ జగన్, భూక్యా రవీందర్, శేఖర్, భూక్యా నాగరాజు, బానోత్ దేవా, బానోత్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన వైరా శ్రీ సాయి వాసవి భజన బృందం



## జిల్లా కలెక్టర్ కు 14 వేల రూపాయలు చెక్కు అందించిన భజన బృందం సభ్యులు

వైరా, సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి ): ఖమ్మంలో ఇటీవల కురిసిన వర్షాలకు వచ్చిన వరదలకు పెద్ద ఎత్తున ప్రజలకు నష్టం జరిగింది. వరద బాధితుల కోసం జిల్లా కలెక్టర్ నేను నా ఖమ్మం కోసం అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందని అందులో భాగంగా వైరాలోని శ్రీ సాయి వాసవి భజన బృందం 14000 వేల రూపాయలు చెక్కును శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి శ్రీ సాయి వాసవి భజన బృందం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి భజన బృందం అధ్యక్షులు నూకల అన్నపూర్ణ, వైరా మున్సిపాలిటీ 5 వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, నందిగామ సుజాత, గజ్జల మణి, రాయల విజయలక్ష్మి, మిట్టపల్లి సుధా, సంగిశెట్టి గోమతి, వైరా గాంధీనగర్ వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ ఐక్యతకై ముందుకు సాగండి

## తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి : తెలంగాణ గౌడ సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు శ్రీ కత్తి నెహ్రూ గౌడ్ అధ్యక్షతన ఎన్ ఎస్ టి రోడ్ నిర్మల హృదయ స్కూల్ పక్కన కత్తి నెహ్రూ రెసిడెన్సులో జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో పల్లె లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులందరికీ తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో హాస్టల్ నిర్మించడం జరుగుతుంది . ఆ హాస్టల్ లోని పేద విద్యార్థులందరూ కూడా ఉపయోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు . గీతా కార్మికులకు సేఫ్టీ మొక్కులు 33 జిల్లాలలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు . అలాగే జలగం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గౌడ జాతి ముద్దుబిడ్డ మహేష్ కుమార్ గౌడ్ పిసిసి ప్రెసిడెంట్ గా నియామకం కావడం గౌడులకు గర్వదాయకం మరియు శుభపరిణామం అని అన్నారు . ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ పిసిసి ప్రెసిడెంట్ గారిని మరియు యువ నాయకుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ రవాణా శాఖ మంత్రివర్యులని తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించాలని తీర్మానించారు . ఖమ్మం నగరంలోని రఘునాథపాలెం లో 3600 గజాలస్థలం తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో మంజూరు అయింది . ఆ స్థలంలో గౌడులందరూ ఐకమత్యంతో గౌడ పేద విద్యార్థుల కోసం హాస్టల్ నిర్మించాలని దానికి రాష్ట్ర తెలంగాణ గౌడ సంఘం కూడా తమ వంతుగా ఆర్థిక సహకారం చేస్తుందని అన్నారు . గౌడ సంఘం రాష్ట్ర సీనియర్ కార్యదర్శి చింతలపాటి వెంకటేశ్వరరావు గౌడ్ , ఉపాధ్యక్షుడు బద్ధం ధనుంజయ గౌడ్ , కళ్యాణ్ గౌడ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ , తెలంగాణ మహిళా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గడ్డమీది అనురాధ గౌడ్ , ప్రజ్వల గౌడ్ , రాష్ట్రమహిళా వైస్ ప్రెసిడెంట్ శైలజా గౌడ్ , వైస్ ప్రెసిడెంట్ పంజాల రాజకుమారి గౌడ్ , జాయింట్ సెక్రటరీ పాల్గొన్నారు . ఈ సందర్భంగా సంఘం బలోపేతానికి నూతన నియామకాలు ఇవ్వడం జరిగింది . జిల్లా గౌరవ అధ్యక్షులుగా శ్రీ చిత్తలూరి నర్సయ్య గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శిగా మార్గం లింగయ్య గౌడ్ , జిల్లా కార్యదర్శులుగా వెంకట నరసయ్య గౌడ్ , కార్యదర్శి లు మెరువ వినోద్ గౌడ్ , రాష్ట్ర మహిళా కార్యదర్శిగా కత్తి విజయ్ కుమార్ గౌడ్ లను నియమించి రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ చేతుల మీదుగా నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది . ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ , కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్ గౌడ్ , కాంగ్రెస్ కిసాన్ సంఘం జిల్లా అధ్యక్షుడు ముక్కా శేఖర్ గౌడ్ పాల్గొన్నారు . సమావేశం అనంతరం బల్లేపల్లి రేణుక ఎల్లమ్మ ఆలయానికి సందర్శించడం జరిగింది స్థానిక గౌడ సంఘ నేతలు కట్టెకోల వెంకన్న గౌడ్ , బోడపట్ల నాగేశ్వరరావు గౌడ్ , బత్తిని ఉపేందర్ గౌడ్ , చిర్ర రాజు గౌడ్ మరియు మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు . దేవాలయంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లె లక్ష్మణ్ గౌడ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది . వారితోపాటు మహిళా అధ్యక్షురాలు అనురాధ గౌడ్ మరియు వారి రాష్ట్ర కార్యవర్గాన్ని , ఖమ్మం జిల్లా కమిటీ శ్రీ కత్తి నెహ్రూ గౌడ్ , శ్రీమతి కత్తి విజయ్ కుమారి గౌడ్ , శ్రీ మార్గం లింగయ్య గౌడ్ , శ్రీ వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ లను కూడా ఘనంగా సన్మానించడం జరిగింది .

# గన్నవరంలో అవ్వకు అన్నం పెడదాం కార్యక్రమం.





## వృద్దులకు స్వయంగా వడ్డించిన హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డి. రాంబాబు.

## ధాతలకు కృతజ్ఞతలు తెలిపిన బహుజన అభ్యుదయ సేవా సమితి సభ్యులు.

వైరా, సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి ): వైరా మండలం, గన్నవరం గ్రామంలో అవ్వకు అన్నం పెడదాం కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన అభ్యుదయ సేవా సమితి నిర్వాహకులు ఆదూరి ఆనందం, మణి చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు చేయాలంటే చాలా కష్టంతో కూడుకున్న పని అని అన్నారు. గన్నవరం గ్రామంలో ఉన్న వృద్దులకు ఒక పూట అన్నం పెట్టి వారి వారి మోములో సంతోషాన్ని చూసి ఆనందిస్తున్నారని అన్నారు. బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఆదూరి మణి మాట్లాడుతూ మా కుటుంబ పనులు మేము చేసుకొంటూ వారంలో కొంత సమయాన్ని వృద్ధుల సేవకు కేటాయించి అనేకమంది దాతలను కలుసుకొని విరాళాలు సేకరించి ఒక పూట నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం కొనసాగించడం కోసం దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.బహుజన అభ్యుదయ సేవా సమితి, హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ ఈ రోజు వృద్ధులకు భోజనం ఏర్పాటు చేయడానికి ఆర్థిక సహాయం అందించిన దాతలు హైదరాబాద్ కి చెందిన రఘు,ప్రవీణ్, మధు లకు కృతజ్ఞతలు తెలియజేసారు. రఘు, ప్రవీణ్, మధు లకు ఈ కార్యక్రమం గుర్చి తెలియజేయగానే స్పందించి మేము కూడా సహకరిస్తామని వెంటనే తమ ఔదర్యాన్ని చూపించారు అని ఈ సందర్భంగా వారిని అభినందించారు. హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, బహుజన అభ్యుదయ సేవా సమితి జాయింట్ సెక్రటరీ మోదుగు వినోద్ కుమార్ మాట్లాడుతూ వైరా మండలంలో ఎన్నో గ్రామాలు ఉన్నా మీ గ్రామాన్ని ఎన్నుకున్నామని, ఈ అవకాశాన్ని మీరు ఉపయోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ రావు, పాస్టర్ ఆదూరి రమణయ్య పాల్గొన్నారు.